31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 08 జనవరి 2026 పేజీలు : 8

## కడుపు మండి కండువా మార్చుకున్నాం

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కదిరే భాస్కర్ గౌడ్ , పొందుర్తి ఉమేష్




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి07 :** తమ కడుపు మండి కండువా మార్చి తెలంగాణ జాగృతి పార్టీలో అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి జాగృతి పార్టీలో జాయిన్ అయ్యామని ఎల్లారెడ్డిపేట మాజీ వైస్ ఎంపీపీ కదిరే భాస్కర్ గౌడ్,పొందుర్తి ఉమేష్ లు పేర్కొన్నారు.తాము 2001 నుండి బిఅర్ఎస్ పార్టీలో చేరాం. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశాం.బిఆర్ఎస్ పార్టీలో ఎదిగిన వారు ఎదిగారు 2లో

## డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

- విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించాలి
- యాంటీ డ్రగ్స్ సోల్జర్ లుగా మారాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 7 :** డ్రగ్స్, మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించి భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ అన్నారు.బుధవారం రాయికల్ పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో జిల్లా పోలీస్ శాఖ, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో చదువుతున్న 860 మంది విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ అశోక్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్,మాదకద్రవ్యాలకు బానిసలవడం వల్ల యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు.విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి,మంచి చదువుతో పాటు క్రీడలు,సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక,మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతా యని తెలిపారు.డ్రగ్స్ సరఫరా, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోయే రోజుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించేది నేటి తరం విద్యార్థులేనని పేర్కొన్నారు.విద్యార్థుల దృష్టి పూర్తిగా తమ విద్య,కెరీర్‌పై ఉండాలని, నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకూడదని సూచించారు.అధిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు మత్తు పదార్థాలను ఆశ్రయించకుండా, సానుకూల మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు. స్నేహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగులు వేయరాదని హెచ్చరించారు.మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తోందని,అందులో భాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతోందని అన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి “యాంటీ డ్రగ్స్ సోల్జర్”లుగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను స్నేహితులు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ,వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. డ్రగ్స్ లేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులే సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు.అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి అవగాహన పెంపొందించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో“మేము డ్రగ్స్ తీసుకోము మా బంధుమిత్రులు, స్నేహితులు, చుట్టుపక్కల వారు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూసుకునే బాధ్యత మాదే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వారికి అవగాహన కల్పిస్తాము”అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్,డీఎస్పీ రఘు చందర్,రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఎస్ఐలు సుధీర్ రావు,గీత,కృష్ణ,తాహ సిల్దార్ నాగార్జున, ఎంఈఓ రాఘవులు,జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్,నాగమల్ల శ్రీకర్,గుర్రాల వేణుగోపాల్, నాగిరెడ్డి రఘుపతి,వాసం లింబాద్రి,రసూల్,రవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ- విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 7 :** విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం మెట్పల్లి మండలంలోని బండలింగాపూర్, రాజేశ్వర్రావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలను, మెట్పల్లి పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాలలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ రానున్న రెండు మూడు నెలల్లో పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి, పూర్తిగా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. భారత దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమేనని, చైనా, అమెరికా వంటి దేశాలు విద్యా-సాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు.అలాంటి దేశాలతో పోటీ పడాలంటే మన విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని పిలుపునిచ్చారు.కులం,మతం అనే తేడాలు లేకుండా అందరూ సమానమేనని,సమాజంలో నుంచి పేరు ప్రతిష్టలు సంపాదించు కోవడమే నిజమైన విజయమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

- ఇప్పటిదాకా 12వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేసాం
- వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, జనవరి 07 :** జిల్లాకు అవసరమైన సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని,కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ప్రస్తుతం 2వేల మెట్రిక్ టన్నుల యూరియా అందు బాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి దాకా 12 వేల మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు.మరో రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వెల్లడించారు. అవసరాన్ని యూరియా సరఫరా కూడా క్రమం తప్పకుండా అందుతుందని స్పష్టం చేశారు యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించడం,అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ఎవరైనా యూరియా 2లో

## హేమంత్ నిజమైన అంబేద్కర్‌వాది



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 7 :** బద్ది హేమంత్ నిజమైన అంబేద్కర్ వాది అని భారత ముక్తి మోర్చ నాయకులు దయ్య రఘువీర్ అన్నారు. బుధవారం బద్ది హేమంత్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి అంబేద్కర్ సంఘ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ బద్ది హేమంత్ అట్రాసిటి కేసుల బాధితులకు అండగా నిలిచారని,ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాలజీ, మేకల ఉపేంద్ర,నరేందర్,గంగారాం,పెద్దనర్సయ్య, గంగనర్సయ్య, రాజనర్సయ్య, సంజీవ్,శంకర్, మమత తదితరులు పాల్గొన్నారు.

## కడుపు మండి కండువా మార్చుకున్నాం

**మొదటి పేజీ తరువాయి...**తప్ప కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు బిఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించారని భాస్కర్ గౌడ్ ఉమేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఉమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో గళం విప్పి కదం తొక్కిన కానీ తనకు బిఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వలేదని తెలంగాణ కళాకారుల ఉద్యోగం ఇమ్మని అడిగిన కేటీఆర్ స్పందించలేదని అదేవిధంగా మండలంలో ఓ నాయకుడి అనుచర వర్గానికి దళిత బంధిచ్చాడే తప్ప పార్టీకి అంకితభావంతో పని చేసిన నాకు ఎలాంటి లబ్ధి చేకూర్చలేదని అందుకే కడుపు మండి కండువా మార్చుకుంటున్నామని రాబోయే రోజుల్లో సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా తెలంగాణ జాగృతిని బలోపేతం చేయడమే తమ లక్ష్యంగా పని చేస్తామని వారిరువురు పేర్కొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

**మొదటి పేజీ తరువాయి...**సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను ఇంచార్జి కలెక్టర్ కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

## సర్పంచ్‌ను సన్మానించిన కొప్పుల



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 07 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బిఆర్ఎస్ మద్దతురాలు గంగుల మంగ నగేష్ ను,వార్డు సభ్యులను బుధవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగుల అశోక్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,వార్డు సభ్యులు,వెల్గటూర్ ఎండపల్లి మండల అధ్యక్షులు రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్,నాయకులు జూపాక కుమార్,మూగల సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## పాత సీసాలో కొత్త మందు

**-ఓ వైన్స్ యాజమాని నిర్వాకం**




**చురకలు ప్రతినిధి ఎలారెడ్డిపేట జనవరి 07 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్ లో పాత సీసాలలో మందులు నింపి సీల్ కొట్టి అమ్ముతున్న అక్రమ మందు దొంగ వ్యవహారం బయటపడింది. సదరు వైన్స్ యాజమాన్యం ఓ కంపెనీకి చెందిన మందు బాటిల్ లో కొత్త మందును నింపి అమ్ముతున్నారని మందుబాబులు పేర్కొన్నారుఇటు వైన్స్ పై పోలీసులు ఆబ్కారి శాఖ అధికారులు దృష్టి సారించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సదరు వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దారులన్ని శబరిమల వైపే...

**- కఠినం కఠినం అయ్యప్ప స్వామి దర్శనం**
**- శబరిమలలో దర్శనానికి తప్పని తిప్పలు**
**- 12 గంటల నుండి 18 గంటల వరకు క్యులైన్ లోనే**
**- స్లాట్ బుకింగ్ ఉంటేనే కొండపైకి అనుమతి**
**- వసతులు కల్పించడంలో విఫలమైన ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (07) :** శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనం కఠినంగా మారింది. భక్తులు దర్శనం వెల్లిన వారు నాన ఇక్కట్లుపడుతు 12 గంటలనుండి 18 గంటల వరకు క్యులైన్ లలో నిరీక్షంచిన దర్శనం దొరకటం లేదని తెలంగాణ రాష్ట్రంలో అయ్యప్ప స్వామి భక్తులు శబరిమల యాత్ర చేసివచ్చిన భక్తులు అవేదన చెందుతున్నారు. భక్తులకు వసతులుకల్పిచటంలోప్రభుత్వంవిఫలమైందని వాపోతున్నారు.
శబరిమలఅయ్యప్ప స్వామి దేవాలయం దర్శనంకోసం అయ్యప్ప స్వామి భక్తులు కార్తీకమాసంలో దీక్షను స్వీకరిస్తారు. చిన్నరులు మాలికపురి ఒక సంవత్సరం వదులుకొని 10 సంవత్సరాల వరకు మాత్రమే, మాతలు 55 సవత్సరలు పై బడిన వారు స్వామి దీక్షను స్వీకరిస్త్రారు. పురుషులకు ఎలాంటి వయసు తో సంబదం లేకుండా అయ్యప్ప స్వామి మాలను గురుస్వామి అలయ అర్చకులు, తల్లి తో గాని మాలధారణ మంత్రం చదివి దీక్షను స్వీకరించి స్వాములు కోంత మంది కలిసి నిలయం ఎర్పాటు చేసుకోవటం గాని, ఇల్లలలో స్వామి వారి చిత్రపటం ఎర్పాటు చేసుకుని రోజులో ముదు సార్లు దుపం, దీపం, నైవేద్యం స్వామి వారికి అందచేస్తు 41 రోజుల మండల వ్రతం అచరిచరిస్తారు. దీక్ష లో గురుస్వామి చెప్పిన నియమాల ప్రకారం ముదు పుటల చన్నిట స్నానం, ముదు పుటల పుజ, ఓక్క పుట భిక్ష, రాత్రి అల్పాహారం స్వికరించి, కటిక నేల పైన శయనించటం చేస్తారు. మండల కాలం దీక్ష వ్రతం ముగిసిన తర్వాత గురుస్వామి తో కలసి కన్నే, కత్తి, గంట, గధ, పెరు,మణికంత, మలికపురం తదితర సినియర్ గురు స్వాములు కలిసి వాల్ల అనుగునంగా శబరిమల యాత్ర కు వెల్లుతుంటారు.

**ఆరోగ్యానికి దోహదం చేసే మాలాధారణ...**

అయ్యప్పమాలధారణతోఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది. చెప్పులు లేకుండా నడవడం, మూడుపూటల స్నానం చేయడం, శాఖాహారం తీసుకోవడంతో శరీరం కాంతివంతంగా తయారవుతుంది. కొన్ని రోగాలు దూరమవుతాయి. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

**అయ్యప్ప దీక్ష మండల కాలం అంటే....**

అయ్యప్ప స్వామి దీక్ష మండల కాలం అంటే 41 రోజులు దిక్ష చేస్తారు. దీక్షసమయంలో నల్లని వస్త్రాలు ధరించడం పాద రక్షలు లేకుండా నడవడం, ఎదుటి వారిని స్వామి అని గౌరవించడం,సాత్వికా హారం,నేలపై నిద్ర చేయడం,శీతల స్నానం చేయడం వంటివి ఎన్నోనిబంధనలు ఉన్నాయి. అందుకే మాలధారనను నియమాలతో తోరణమనిఅంటారు. ఈ నియమాలు ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తాయని వైద్యులు సైతం చెబుతున్నారు. వీటినిశాస్త్రీయంగా పరిశీలిస్తే ఎన్నో ఉపయోగాలు కనిపిస్తాయి.

**మనిషిలో అహాన్ని తగ్గించే అయ్యప్పదీక్ష....**

అయ్యప్ప దీక్షలు మనిషి అహాన్ని తగ్గిస్తాయి. ఎదుటివారిని గౌరవించడం ,సహపంక్తిభోజనం,సన్నిధానంలో అందరి స్వాముల కాళ్లకు నమస్కరించడం,అందరి ఇళ్లకు వెళ్లిభోజనం చేయడంతోసమాజంలో అందరూ ఒక్కటే అన్న భావన స్ఫూరిస్తుంది. దీంతో తమను తాము నియంత్రించుకోవడానికి ఉపయో గపడుతుంది. కులాల సంబంధం అసలు ఉండదు. సామాన్యుడు,ధనికుడు అనే తేడా ఉండదు. అయ్యప్ప దీక్షలో ప్రధానమైంది ఇరుముడిని కట్టుకునివెళ్లడం. నెయ్యి, బియ్యం,కొబ్బరికాయలు,పసుపు, కుంకుమల వేసి గురుస్వామి ఇరుముడి కడుతారు. దీనిని ఎంతోభావిస్తారు. దీనినే అయ్యప్ప స్వామి ప్రతిరూపంగా భావిస్తారు.

**ప్రారంభమైన శబరిమల పెద్దపాదం...**

అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించిన ప్రతి భక్తుడు మెదటి సారి కన్నేస్వామి గాభావిచిలని అయ్యప్ప మాలికపురోత్తమంజుమాతకు ఇచ్చిన వాగ్దానం. ప్రతి స్వామి ఎరుమేలి లోని స్వామి వారి మిత్రుడు వావర్ స్వామిని, అయ్యప్ప స్వామి కోవెలలో వేటతుల్లి అడిపెద్దపాదం ప్రారంభం చేస్తారు. ఇప్పటికే. జనవరి నెల మొదటి వారం లోనే పెద్దపాదం ప్రారంభం అవుతోంది దీంతో భక్తులు తమ మెక్కులు తిర్చుకునేందుకు తలమీద ఇరుముడిని పెట్టుకోనీ అడవి మార్గంలో అలుదకోండ, అలుదనది,కరిమల కోండ, నిలిమల కోండ, అపర్చిమేడు, పోన్నంబల మేడు దాదాపు 50కిలో మీటర్లు నడిచి స్వామి వారిపుష్కరణ పంబనదికీ చేరుకుంటారు.

**కన్నేముల గణపతి నుండీ చిన్నపాదం...**

భక్తులు కాలినడకన మీదుగా, నిలకల్ నుండి ప్రత్యేక వాహనాలలో వచ్చిన వారు పంబ నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ఇరుముడి కీ హారితి ఇచ్చి, కన్నెముల గణపతి కీ కొబ్బరి కాయను కోట్టీ కాలినడకన వెలుతారు. శరను గుత్తి లో కన్నే స్వాములు శరణలు గుచ్చి క్యు లైన్ లద్వారా సన్నిదానం చేరి బంగారు 18 మెట్లు ఎక్కి స్వామి దర్శనం చేసుకుంటారు. కాగ చిన్నపాదం 7 కిలోమీటర్ల వరకు ఉంటుది.

**మండల పుజా, నెల వారి పుజలకు లక్షలలో భక్తులు...**

శబరిమల అయ్యప్ప స్వామి దర్శనంకోసం మండల పూజ, విష్ణు పుజా, నెలవారిపుజలతోపాటు మకరజ్యోతి దర్శనం కోసం లక్షల లోభక్తులు శబరిమలకు ఆ వెలుతున్నరు. ఇప్పటికే పెద్దపాదం లో అలు, కరిమల, ఆ పార్చి మేడు వద్ద భక్తులను అపుతున్నరు. చిన్నపాదం లోపంబ లోనే ఎక్కవ సెపు అపి వదలటం తో క్యు లైన్ లు కిక్కిరిసి పోయి భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురు అవుతున్నట్లు స్వాములు చెబుతున్నారు.

**అయ్యప్ప దర్శనం కు పెద్దపాదం, చిన్న పాదం..**

అయ్యప్పను సన్నిధానంలో దర్శించాలనుకునే వారు రెండు రకాలుగా నడిచి దర్శించుకుంటారు. పెద్ద పాదం నడక ద్వారా దర్శించుకోవాలంటే సుమారు 60కి.మీ దట్టమైన అటవీ ప్రాంతంలో నడవాలి. ఈ ప్రాంతంలో జంతువుల నుంచి భక్తులను రక్షంచేందుకు దేవస్థానం వారు ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తారు. సుమారు 12 గంటల నుంచి 18గంటలు పట్టే పెద్ద పాదం యాత్రలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రావెన్ కోర్ సంస్థ జాగ్రత్తలు తీసుకుంటోంది. భక్తులు తమ జాగ్రత్త కోసం ఒకచేతి కర్రను, టార్చి లైట్‌ను,అల్పాహారాన్ని అందుబాటులో ఉంచుకుంటే మంచిది. నడక మార్గంలోకి జంతువులు రాకుండా పటాకులతో శబ్ధాలు చేస్తుంటారు. స్వామివారిని సులభంగా దర్శించుకోవాలి అనుకునేవారు పంబా నది దగ్గరలోని కన్నిమూల గణపతి ఆలయం వద్ద నుంచి చిన్న పాదం మొదలవుతుంది. ఈ చిన్నపాదం వద్ద పెద్ద పాదం నుంచి నడిచే భక్తులు కూడా కలుస్తారు. చిన్నపాదం నిటారుగా ఉంటుంది. పెద్ద పాదం నడవలేనివారు చిన్నపాదం ద్వారా అయ్యప్ప సన్నిధానం చేరుకుంటారు. చిన్నపాదం 09కి.మీ ఉంటుంది. నడవలేని భక్తుల కోసం డోలి సౌకర్యం నిర్ణీతమైన రుసుముతో అందుబాటులో ఉంటుంది. సన్నిధానంలోకి వెళ్లిన తరువాత 18బంగారు మెట్లు ఎక్కి హరిహరసుతుడైన అయ్యప్పను దర్శించుకొని దివ్యమైన అనుభూతికి లోనవుతారు.

**ఇంటికి చేరిన తర్వాత మాల విసర్జన చేయాలి...**

దీక్ష అనంతరం పద్దెనిమిది పవిత్ర మెట్లెక్కి స్వామివారిని దర్శించుకున్న తర్వాత మాలను విసర్జించాలి. సాధ్యమైనంత వరకు ఇంటికి చేరుకున్న తర్వాత తీయడం మంచిది. తద్వారా నియమనిష్టలతో ఉండవచ్చు. ఒకవేళ మాలధారణ చేసిన తర్వాత సూతకం (సుష్టి), పురుడు వచ్చినా, ఇంట్లోని సభ్యులు రజస్వల అయినా గురుస్వామి ద్వారా మాలను విసర్జించాలి. మాలను పవిత్ర స్థలంలో దాచి ఉంచితే మళ్లీ ధరించొచ్చు.

**దీక్షతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం..**

41 రోజుల అయ్యప్ప దీక్ష ద్వారా మనిషి ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. భక్తిభావంతో పాటు ఆహార అలవాట్లలో మార్పుల కోసం అనేక మంది నియమ నిష్టలతో దీక్షను చేపడతారు. ఉదయాన్నే నిత్రలేవడం చైతన్యానికి ప్రతీకగా, సూర్యోదయానికి ముందే చన్నీటి స్నానంతో నాడీ వ్యవస్థ ఉత్తేజపర్చడం,నేలమీద పడుకోవడం ద్వారా వెన్నునొప్పుల సమస్యలు తగ్గిపోవడం, కండరాల పటిష్టత, రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడేందుకు దోహదపడుతుంది. నిత్య దీపారాధనతో మనస్సు తేలికపడి స్నేహం, ప్రేమానురాగాలు పెరుగుతాయి. పొగతాగడం, మద్యపానం వంటి దురవాట్లకు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయ్యప్ప దీక్ష ఆరోగ్యానికి ఆరోగ్య రక్షగా ఉంటుంది.

**ఆన్లైన్ ద్వారా దర్శనాలు...**

ఏటా శబరిమల అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు భక్తులు వెళుంటారు. గతంలో జరిగిన అపశృతుల నేపథ్యంలో స్వామివారి దర్శనానికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికతో వెళ్లేలా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ట్కిట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక మార్గంలో దర్శనానికి పంపుతారు. www.sabarimala.com వైబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకొని ట్కిట్లు పొందవచ్చు. వైబ్‌సైట్‌లోకి వెళ్లగానే శబరిమల దేవస్థానం పేజీ వస్తుంది. పర్సనల్ పేజీ కాలంలో ఈమొయిల్ ఐడీ, పాస్‌వర్డ్ నమోదు చేయాలి. వెంటనే మొయిల్‌కు ప్రత్యేక కోడ్ వస్తుంది. తిరిగి రెండోసారి లాగిన్‌లోకి వెళ్లి కోడ్ టైప్ చేస్తే కావాల్సిన వివరాలు నమోదు చేసి ట్కిట్లు పొందవచ్చు. ఆన్‌లైన్‌లో ట్కిట్లు నమోదు చేసుకోవడానికి పాస్‌పోర్టుసైజు ఫొటో,చిరునామా ధ్రువీకరణకు ఆధార్ లేదా ఓటరుకార్డు అవసరం అవుతుంది.

# రైతుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ అంబులెన్సులు

**-విద్యుత్ శాఖలో విప్లవాత్మక మార్పులు**
**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి**





**చురకలు విలేకరి జగిత్యాల జనవరి (07) :** రైతుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంబులెన్స్ లు ఏర్పాటు చేసిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిలు తెలిపారు. బుధవారం హైదరాబాద్ లో నిర్మలరెడ్డి, కిషన్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నాధన్నారు.రైతు భరోసా, రైతుల రుణమాఫీ, పంటలకు మద్దతు ధర కల్పించడం, సన్న వడ్లకు అదనంగా 500 బోనస్, ఇప్పుడు విధ్యుత్ అంబులెన్సు లు ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు.1912 కి సమాచారమిస్తే విధ్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. వారానికి 3 రోజులు అధికారులు రైతుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు పొలాల్లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించనున్నారని వారు తెలిపారు.అన్నదాతలకు అదనంగా లోడ్ ఉంటే ట్రాన్స్ ఫార్మరర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యుత్ ఇబ్బందులను తొలగిస్తుందని నిర్మలా రెడ్డి, కిషన్ రెడ్డి లు పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందజేయడంలో అధికారులు శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు.

# భగవద్గీతే నిజమైన విద్యకు పునాది

**-పదో తరగతి విద్యార్థులకు దేవనాథ జీయర్ స్వామీజీ బోధ**
**-జగిత్యాలలో సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత స్వామీజీకి ఘనస్వాగతం**



**చురకలు విలేకరి జగిత్యాల జనవరి (07) :** భగవద్గీత నిజమైన విద్యకు పునాదిలాంటిదని, దీన్ని ప్రతి ఒక్కరు పటించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాత రామానూజ జీయర్ స్వామీజీ హిందూ సమాజానికి సూచించారు. జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యా సంస్థ ఆధ్వర్యంలో మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సూర్య గ్లోబల్ స్కూల్, జ్యోతి హై స్కూల్, మానస హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఉద్దేశంతో పదవ తరగతి విద్యార్థులకోసం“ఎగ్జామ్ ఛాలెంజెస్ మోటివేషనల్ సెషన్ ” అనే ప్రేరణాత్మక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా జీయర్ స్వామీజీ ప్రవచనం చేస్తూ పిల్లలకు భారతీయ సంస్కృతి,సంప్రదాయ విలువలు తప్పనిసరిగా నేర్పాలని అన్నారు.విద్యకు ఎప్పటికీ ఫుల్ స్టాప్ ఉండదని,ప్రతి వ్యక్తి జీవితాంతం విద్యార్థిగానే ఉండాలని స్పష్టం చేశారు. నేటి విద్యా విధానం కేవలం డబ్బు సంపాదించి సెటిల్ అవ్వడానికే పరిమితం అయిపోతోందని,విద్య అసలు ఉద్దేశం అది కాదని హితవు పలికారు .ప్రస్తుత చదువు విద్యార్థిని వ్యక్తిత్వంతో కూడిన వ్యక్తిగా నిలబెట్టడం లేదని, అందులో విలువలు,సంస్కారం లోపిస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1940 ప్రాంతంలో భారతీయులను బానిసలుగా మార్చే ఉద్దేశంతో మెకాలే రూపొందించిన విద్యా విధానం ఇప్పటికీ ప్రభావం చూపుతోందని,అయితే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ వ్యవస్థను మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రపంచంలోని అనేక దేశాల్లో భగవద్గీతను బోధిస్తున్నారని, పాకిస్తాన్ వంటి దేశాల్లో కూడా గీతను మూలభాష అయిన సంస్కృతంలోనే బోధిస్తున్నారని తెలిపారు. మనం ఎంత సంపాదించాలనే దానికోసమే చదువు తున్నామని, ప్రపంచానికి విజ్ఞానం అందిస్తున్నామనుకుంటూ మనమే చీకట్లో ఉన్నామని ఆలోచనాత్మకంగా వివరించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భగవద్గీతను అధ్యయనం చేయాలని, దాని ద్వారా క్రమశిక్షణ, ఒత్తిడి నుండి ఉపశమనం,ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. నేటి చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా, మంచి మనిషిగా తీర్చిదిద్దేలా ఉండాలని స్వామీజీ అక్కక్షించారు.జీయర్ స్వామీజీ సందేశాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రేకెత్తించాయి. ప్రజ్ఞా వికాస్ కో ఆర్డినేటర్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడటం గర్వకారణమని పాఠశాల నిర్వాహకులు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు,రజిత రావు ,మౌనిక రావు ,సుమన్ రావు అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తితో వీక్షించి, జీయర్ స్వామీజీ ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు.




# మంత్రులను కలిసిన జువ్వాడి కృష్ణారావు

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జనవరి 7 :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లను బుధవారం టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాద్ లోని మంత్రుల నివాస భవనాల సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల అవసరాలపై చర్చ జరిపినట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఇరువురు మంత్రులు సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.





## మార్కెట్ యార్డు కోసం స్థలం కేటాయించాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం అధ్యక్షులు బోరిగం రాజు అధ్యక్షతన జరిగింది.మార్కెట్ కమిటీ యొక్క ఆదాయ,వ్యయాలు గురించి చర్చించిన అనతరం రైతులు తమ యొక్క పంటలను విక్రయాలకు మార్కెట్ యార్డ్ నందు స్థలం సరిపోవడం లేదని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో అమ్మక పేట గ్రామం నందు ప్రభుత్వ స్థలాన్ని మార్కెట్ యార్డుకు కేటాయించగలరని గత కొన్ని రోజుల క్రితం జగిత్యాల జిల్లా కలెక్టర్గారికి వినతి పత్రం అందించడ మైనది.బుధవారం మండల కేంద్రం లో తాసిల్దార్ వరప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోరిగాం రాజు,ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు,చిట్యాల భూమారెడ్డి,బాధనకుర్తి భూమన్న, దామెర శ్రీనివాస్, బొల్లావేణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండ, యామ పుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ, అమ్మక్కపెట్,ఇబ్రహింపట్నం,కోజన్ కోత్తుర్ ,కేశాపుర్ , ఎర్రాపుర్ గ్రామలలో బుధవారం స్వశక్తి సంఘాలులేని సభ్యులకు 3370 చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్,ఎంపిడిఓ సిహెచ్ గణేష్,ఎపియం ఎ శంకర్,మండల సర్పంచ్లు, పంచాయతీ సెక్రెటరీలు,ఉపసర్పంచ్లు సీసీలు సాయందర్, పురుషోత్తం, రాజేందర్,త్రివేణి,కల..ప్రవళిక,ప్రసన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు డైరీ అందించిన నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 7 :** జగిత్యాల జిల్లా పిఆర్టియూ టిఎస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీని బుధవారం జిల్లా అధ్యక్షుడు బోయిని పెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి అందించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా కోశాధికారి సోఫియా, డిసిఈబి కార్యదర్శి మురళి మనోహర్ చారిలకు నాయకులు డైరీలను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున, గోవర్ధన్, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, వేణుగోపాలరావు, రాష్ట్ర కార్యదర్శులు చందన, ప్రభాకర్, అనూజ, జిల్లా బాధ్యులు శ్రీదేవి, మండల బాధ్యులు విద్యాదేవి, పద్మ, విజయ్, హరీష్, దీని చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం బలోపేతానికి సమన్వయంతో పని చేయాలి

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**
**-జగిత్యాల జిల్లా, టౌన్ కార్యవర్గాల ఏకగ్రీవ ఎన్నిక**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 7 :** ఎంఐఎం బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. బుధవారం పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన జగిత్యాల జిల్లా, పట్టణ నూతన కార్యవర్గాలను ప్రకటించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం అధినేత, హైద్రాబాద్ ఎంపి అసదోద్దీన్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా,పట్టణ కార్య వర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఖాజా లియాఖత్ అలీ మోసీన్,కార్యదర్శిగా మహమ్మద్ రజీ ఉద్దీన్,పట్టణ అధ్యక్షునిగా సుమేరోద్దీన్,కార్యదర్శిగా ఖాజా అమీరోద్దీన్లను ఎన్నుకున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల్లో ఎంఐఎం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఎంఐఎం బలోపేతానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలన్నారు. నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా పాఠశాల విద్యార్థి ఎన్నికలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 07 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్  జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ బాయ్,హెడ్ గర్ల్ ఎంపిక కోసం బుధవారం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఓటింగ్ నిర్వహణపై అవగాహన కలిగించే మాదిరి ఎన్నికలను నిర్వహించారు. పోటీ చేసేవారి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని ఓట్లు వేయడం, లెక్కింపు, ఫలితాల ప్రకటన ప్రజాస్వామ్య ఎన్నికలను తలపించాయి. పాఠశాలలో 266 మంది విద్యార్థులకు 234 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. హెడ్ బాయ్ ఎన్నిక కోసం ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా, హెడ్ గర్ల్ కోసం ఐదుగురు బాలికలు పోటీ చేశారు. బాలికల విభాగంలో ఉత్కంఠగా సాగిన ఎన్నికలో బి, కీర్తనకు 78 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి మహాలక్ష్మికి 73 ఓట్లు వచ్చాయి. ఐదు ఓట్ల స్వల్ప తేడా రావడంతో మహాలక్ష్మి రీకౌంటింగ్ కోరింది. దీంతో మళ్లీ రీకౌంటింగ్ నిర్వహించి కీర్తన గెలుపొందినట్లు ప్రకటించారు.  కాగా హెడ్ బాయ్ గా సిహెచ్ కిషన్ విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారిగా పోలింగ్ అధికారులు గా విద్యార్థులే పాల్గొని మాక్ ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల స్థాయి నుంచే ఎన్నికల నిర్వహణ చేపట్టడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందడంతో పాటు,భావి తరాల ప్రజా స్వామ్యంలో విద్యార్థుల పాత్ర బాధ్యతాయుతంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు నందయ్య అభిప్రాయ పడ్డారు. ఎన్నికల నిర్వహణకు చొరవ చూపిన సాంఘిక ఉపాధ్యాయురాలు పద్మ ను అభినందించారు. సజావుగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ కు సహకరించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి,పద్మలత,పిడి రాజకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా రసవత్తరంగా జరిగాయి. విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఓటింగ్ నిర్వహణపై అవగాహన కలిగించేందుకు మాదిరి ఎన్నికలను నిర్వహించారు. పోటీ చేసేవారి నుంచి నామినేషన్ల ప్రక్రియ నుంచి ఓట్లు వేయడం,లెక్కింపు,ఫలితాల ప్రకటన నిజమైన ఎన్నికలను తలపించేలా నిర్వహించారు. పాఠశాలలో 266 మంది విద్యార్థులకు 234 మంది ఓటింగ్ ప్రక్రియలు పాల్గొన్నారు. హెడ్ బాయ్ ఎన్నిక కోసం ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా, హెడ్ గర్ల్ కోసం ఐదుగురు బాలికలు పోటీ చేశారు. బాలికల విభాగంలో ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి వీరిలో గెలుపొందిన బి కీర్తనకు 78 ఓట్లు రాగా,సమీప ప్రత్యర్థి మహాలక్ష్మికి 73 ఓట్లు వచ్చాయి. ఐదు ఓట్ల స్వల్ప తేడా రావడంతో మహాలక్ష్మి రీకౌంటింగ్ కోరింది. దీంతో మళ్లీ రీకౌంటింగ్ నిర్వహించి కీర్తన గెలుపొందినట్లు ఫలితాలను ప్రకటించారు. కాగా హెడ్బాయిగా సిహెచ్ కిషన్ విజయకేతనం ఎగురవేశారు. ఎన్నికల ప్రక్రియలు రిటర్నింగ్ అధికారిగా పోలింగ్ అధికారులుగా విద్యార్థులే పాల్గొని మాకు ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల స్థాయి నుంచి ఇలా ఎన్నికల నిర్వహణ వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం తోపాటు,భావి పౌరులుగా ప్రజాస్వామ్యంలో విద్యార్థుల బాధ్యత పెరుగు తుందని ప్రధానోపాధ్యాయులు నందయ్య అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణకు చొరవ చూపిన సాంఘిక ఉపాధ్యాయురాలు పద్మను అభినందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి, పద్మలత, పిడి రాజకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నట్టల నివారణతో పశువుల ఆరోగ్యంలో మెరుగుదల



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 7 :**

గ్రామీణ ప్రాంతాల్లో పశువులను వేధించే నట్టల సమస్యకు సమర్థవంతమైన నివారణ చర్యలు చేపట్టడం వల్ల పశువుల ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తుందని వడ్డెర కాలని సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రాయికల్ మండలం లోని వడ్డెర కాలని గ్రామంలో  పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గొర్రెలు,మేకల్లో నట్టల నివారణ (డీవర్మింగ్) మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నట్టల కారణంగా పశువులు బలహీనపడడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పిస్తూ, నట్టల నివారణ మందులు పిచికారీ చేయడం, శుభ్రత పాటించడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో  పశు వైద్యులు ప్రేమ్ కుమార్,ఉపసర్పంచ్ రాజేష్, సూపర్వైజర్ రాములు, గ్రామస్తులు రంజిత్ ,కార్తీక్,లచ్చన్న,రాజేష్, జగన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 7 :** మండల దీక్ష ముగించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామిని బుధవారం దర్శించుకున్నారు. పంబ నుండి చిన్న పాదం ద్వారా పాదయాత్ర చేస్తూ శబరిమల చేరుకున్న మంత్రి అడ్లూరి 18 ఎక్కి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్,నాయకులు జె సుముక్,గుడ్ల రవీందర్ తదితరులున్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 7 :** మండలంలోని గొర్రెపల్లి, సాతారం,గుండంపల్లి, గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సర్పంచులు, ఉపసర్పంచులు మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ కషవత్తుల శ్రీనివాస్, సర్పంచ్ లు దప్పుల పద్మ, నర్సయ్య, కిసాన్ గౌడ్, వెంకట్ రెడ్డి, లహరి, రాజేష్, ఏఎంసి చైర్మన్ పుస్పలత,నర్సయ్య, ఉప సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 7 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ గాయత్రీ అనాథ వృద్ధాశ్రమంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ సంక్రాంతి పర్వదినం విశిష్టతను తెలిపి,,వయో వృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం ఆశ్రమము లోని వృద్ధులందరికీ దుప్పట్లు,పండ్లు, పలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు,నాయిని సంజీవ రావు,కొయ్యడ సత్యన్నారాయణ,ఎమ్.డి.యాకూబ్, పి.సి.హన్మంత రెడ్డి,ఆశ్రమ నిర్వహకులు కప్పల చంద్రమౌళి,కేర్ టెకర్ రోహిణి,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి భవన

# నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-మహిళా దినోత్సవంలోగా అందుబాటులోకి తీసుకురావాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఐఎంఎస్ భవన నిర్మాణ పనుల పరిశీలన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 07 :** ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో రూ. ఐదు కోట్ల నిధులతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను బుధవారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా భవన నిర్మాణ ప్లాన్ లను పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ పూర్తి కాగా,గోడల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.అన్ని గదులు పరిశీలించి..ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు.పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.భవన పనుల కోసం కార్మికుల సంఖ్యను పెంచి మార్చి 08వ తేదీలోగా పూర్తి చేయాలని ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డిని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య,డీఆర్డీఓ గీత,ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి,తహసీల్దార్ మహేష్ కుమార్,ఏఈ సతీష్ తదితరులు ఉన్నారు.

# మృతిలోనూ మానవత్వం..!

**- దేహదానంతో జీవనార్థం చెప్పిన ఆర్తి నరసింహస్వామి జీవితం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** జీవితం ఎంత పొడవుగా సాగిందన్నదికన్నా అది సమాజానికి ఎంత వెలుగు పంచిందన్నదే అసలైన కొలమానం.ఆ వెలుగును తన చివరి శ్వాస వరకూ తీస్తుల్లిన వ్యక్తి ఆర్తి నరసింహస్వామి.రిటైర్డ్ హెడ్‌మాస్టర్ అయిన నరసింహస్వామి తన జీవిత మంతా విద్య,విలువలు, వినయం..ఈ మూడు సూత్రాలనే మూలధనంగా చేసుకున్నారు. మాదాపూర్‌లోని పి.పి. రెడ్డి ఆశ్రమంలో ప్రశాంత జీవితం గడుపుతూ వచ్చిన ఆయన అనారోగ్యం తో హైద్రాబాద్‌లోని నాగోల్ నక్షత్ర ఆసుపత్రిలో చికిత్స పొందారు. చివరకు బుధవారం ఉదయం 8 గంటలకు ఆయన నిశ్శబ్దంగా కన్నుమూశారు.కానీ ఆ మౌనం ఒక మహత్తర సందేశాన్ని మిగిల్చింది.

**చివరి కోరిక.. సమాజానికి ఉపయోగం...**

మరణం సమీపిస్తున్న వేళ నరసింహ స్వామి మనసులో ఒకే ఆలోచన.. "ఈ దేహం వృథ కాకూడదౌ విద్యార్థులకు,వైద్య విద్యకు ఉపయోగ పడాలి."ఆ ఆశయాన్ని కుటుంబ సభ్యులు మాటలకే పరిమితం చేయలేదు.కన్నీళ్ల మధ్యే ఒక గట్టి నిర్ణయం తీసుకున్నారు.ఆయన పార్థీవదేహాన్ని మేడ్చల్‌లోని మెడిసిటీ మెడికల్ కాలేజీకి దానం చేయాలని నిర్ణయించారు.కుమారుడుఉకోడలు ఆర్తి ప్రద్యూతన్ఉమీనాక్ష,కుమార్తెలు,అల్లుళ్లు ప్రసన్న, విద్యాసాగర్, ప్రణీత ఫణీందర్, సోదరులు ఆర్తి రవీందర్,సంపత్ కుమార్,వెంకట విద్యాసాగర్, చెల్లెల్లు నిర్మలాదేవి, కృష్ణకుమారి, మనుమలు అరిహంత్, ప్రకర్ష, శ్రీహాసుఅందరూ కలిసి ఆ నిర్ణయాన్ని కార్యరూపం దించారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు,వ్యవస్థాపకులు టి.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దేహదానం పూర్తయ్యింది.

**దేహదానం ఈ కుటుంబానికి కొత్త కాదు...**

నరసింహస్వామి దేహదానం ఒక్కటే కాదు..ఇది ఒక పరంపర. 2019లో ఆయన సతీమణి శ్రీలతాదేవి నేత్ర, దేహదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. అంతకుముందు ఆయన తండ్రి నారాయణస్వామి శరీరదానం చేశారు. తమ్ముడు భార్య నిర్మలాదేవి శరీరదానం కూడా ఈ కుటుంబ మానవతా ప్రయాణంలో మరో మైలురాయి. ఈ విషయం గుర్తు చేస్తూ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ..."ఉపయోగపడే శరీరం వృథ కాకూడదన్న ఆలోచన మాటల్లో కాదౌ ఈ కుటుంబంలో కార్యరూపంలో కనిపిస్తుంది. ఒకే కుటుంబం నుంచి నలుగురు శరీరదానాలు అంటే అది అసాధారణ మానవత్వం" అని అన్నారు.


**వైద్య విద్యకు అమూల్య దానం...**

మెడిసిటీ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగాధిపతి డాక్టర్ దేవి మాటల్లో కృతజ్ఞతలు స్పష్టంగా వినిపించాయి."నరసింహస్వామి దేహం వైద్య విద్యార్థులకు జీవంత పాఠంగా నిలుస్తుంది. అనేక మంది భవిష్యత్తు వైద్యులకు ఇది దిశానిర్దేశం చేస్తుంది. ఈ మహత్తర దానానికి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఆ క్షణంలో పలువురు వైద్య విద్యార్థులు దేహదాతకు నివాళులు అర్పించారు. వారి కళ్లలో కనిపించిన గౌరవందేహదానం ఎంత విలువైనదో మౌనంగా చెప్పింది.

**మానవత్వానికి చిరునామా....**

ఈ కార్యక్రమంలో పరాంకుశం విజయకుమార్, టి. సనత్ కుమార్, పి. శ్రీధర్,బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.అలాగే సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డా. మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్య దర్శి వాసు,టెక్నికల్ సలహాదారులు వెంకటస్వామి, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి ఈ కుటుంబాన్ని ప్రశంసించారు.నరసింహ స్వామిగారి జీవితం ఒక ఉపాధ్యాయుని కథ మాత్రమే కాదు...మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడేలా జీవించవచ్చని చెప్పిన ఒక మానవత్వ పాఠం.

# బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుని రాజీనామా



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 7:** జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు రాజీనామా పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశానని, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటిఆర్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతల సహకారం తాను మర్చిపోలేనని, తాను తన వ్యక్తిగత కారణాలతోనే పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణ పట్ల హర్షం

**-మంథని శ్రీపాద జిల్లాగా ప్రకటించాలి**

**-విద్యార్థి సంఘం జేపీసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** జిల్లాల పునర్వ్యవస్థీకరణ అలాగే మండలాల రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణ త్వరలో చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల విద్యార్థి సంఘం జేపీసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయం ప్రకటించడం అందరికీ ఆమోదయోగశీ అన్నారు.గతంలో ఎన్నోసార్లు మంథనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినప్పుడు గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోలేదన్నారు. ముఖ్యంగా మంథని నియోజకవర్గం రెండు జిల్లాలో విభజించడం శోషనీయం అయన పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల మంథని ప్రాంతంలో వ్యాపార పరంగానే కాకుండా అన్ని రకాలుగా ఈ ప్రాంతం చాలా దెబ్బతిన్నదని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేస్తామని ప్రకటించడం వల్ల శ్రీపాద జిల్లాగా మంథనిని ఏర్పాటు చేయాలని ఇది ప్రజల చిరకాల ఆకాంక్ష అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో మంత్రి శ్రీధర్ బాబును కలుస్తామని ఆయన తెలిపారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన మాజీ వైస్ ఎంపీపీ కదిరే భాస్కర్ గౌడ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 07 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట బిఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కదిరే భాస్కర్ బుధవారం చేరారు.ఈ సందర్భం గా రాష్ట్ర అధ్యక్షురాలు కవిత భాస్కర్ గౌడ్‌కు,కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపింది.అదే విధంగా ఎల్లాడిపేట మండలానికి చెందిన మరో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరద సతీష్‌కు,ఉమేష్‌కు పార్టీ కండువా కప్పి తెలంగాణ జాగృతి పార్టీలోకి వారిని ఆహ్వానించింది,వారికీ ఈ సందర్భంగా తెలంగాణ జాగృతిని విస్తృతంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చింది.

## విద్యార్థినిని అభినందించిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 07 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ రాచర్ల గొల్లపల్లి లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ల్యాగల త్రిపుర అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ వై స్కిల్ బ్రిడ్జి వారి సహకారంతో జాతీయస్థాయిలో నిర్వహించిన జాతీయ ఆర్థిక అక్షరాస్యత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి మెరిట్ సర్టిఫికెట్ సాధించిన శుభ సందర్భంగా రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ బుధవారం పాఠశాలలో త్రిపురని శాలువాతో సన్మానించి అభినందించారు ఇలా అన్ని రంగాలలో ముందుండి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మురళీధర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కొలతవాల సంఖ్య పెంచాలి

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి అని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు. బుధవారం సిమ్స్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, రామగుండంలోని సమావేశ మందిరం లో అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలోని గైనకాలజీ విభాగాధిపతులతో కన్వర్జెన్సీ సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నెలలు నిండిన గర్భిణీలను నిరంతరం ట్రాక్ చేయాలని, బర్త్ ప్లానింగ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలోనే జరిగేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రసవాలు నిర్వహించడంలో నిష్ణాతులైన గైనకాలజిస్టులు మరియు నర్సింగ్ సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని అన్నారు. ఉచితంగా టిఫ్ఫా స్కానింగ్ వంటి సౌకర్యాలు కూడా ఈ ఆసుపత్రిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ పరిధిలోని గర్భిణీలను ప్రసవాల కోసం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండానికి తీసుకురావాలని ఆదేశించారు. ఎన్‌సీడీ (అసంక్రమిత వ్యాధులు)స్క్రీనింగ్‌లో నెలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు వారానికి కనీసం 20 కేసులను,ఎంఎల్‌హెచ్‌పీలు వారానికి 50 కేసులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. ప్రతి మధుమేహం మరియు రక్తపోటు కేసును ఎన్‌సీడీ పోర్టల్‌లో వైద్య అధికారి లాగిన్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. ప్రతి క్యాన్సర్ కేసును తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయాలని, రిఫరల్ కేసులను మెడికల్ ఆఫీసర్లు పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలో డే కేర్ క్యాన్సర్ కీమోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు .వంద శాతం వ్యాక్సినేషన్ సాధించాలని, డ్రాప్‌అవుట్ కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపీ సంఖ్య పెంచాలని,సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.రాజమౌళి,డా.వి.వాణిశ్రీ, డా. బి. శ్రీరాములు,డా.బి.కిరణ్,డా.అరుణ (ఓబీజీవై ప్రొఫెసర్,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్),డా.శ్రీదేవి (ఓబీజీవై ప్రొఫెసర్ & హెచ్‌ఓడీ), పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం మండలం అధ్యక్షుడిగా నామిని విజేందర్




**చురకలు విలేఖరి వీణవంక జనవరి 07 :** వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా వల్బాపూర్ ఉప సర్పంచ్ నామిని విజేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూ. ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,నా ఎన్నికకు సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గేల్లు శ్రీనివాస్, ఎండి సాహెబ్ హుస్సేన్, సర్పంచి అందే శ్రీమతి,జడల శ్రీకాంత్, అప్పల తిరుమల,ఉప సర్పంచులు ఉయ్యాల రాజు,మడ్డి మహేష్,గాజుల రవి,గొల్లపల్లి అనిల్,మాదాసి సంపత్, ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి రెడ్డి, రాసపెల్లి సంపత్, జగన్ రెడ్డి,వావిలీల సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులమైన తమను కుమారులిద్దరు పోషించడం లేదు

## -జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి మొరపెట్టుకున్న వృద్ధులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 07 :** వృద్ధుల మైన తమను తమ కుమారులు పోషించడంలేదని జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీని కలిసి మొరపెట్టుకున్న సంఘటన ఇది, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన అందే పోచయ్య ( 76) అందే లక్ష్మి (69) లకు ఇద్దరు కుమారులు ఒక కూతురు వారిని పెంచి పోషించి వివాహాలు జరిపించారు పెద్ద కుమారుడు అందే దేవరాజు, చిన్న కుమారుడు అందే కిషోర్‌లకు వివాహాలు చేసి ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున వ్యవసాయ భూమి ఇవ్వాలని గొడవలు చేయగా గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి గొడవలు చేసి దౌర్జన్యంగా తమతో సంతకాలు పెట్టించి వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారు తెలిపారు. అట్టి భూమి తానే కష్టపడి సంపాదించిన భూమి అని తన పెద్ద కుమారుడు దేవరాజు 10 సంవత్సరాల నుంచి భూమి బీడు పెట్టాడు కరెంటు బిల్లు కట్టడం లేదు మేమే కడుతున్నామని ఇద్దరు కుమారులు కూడా మా వృద్ధులను పోషించడం లేదని తాము బతకడం కష్టంగా ఉందనిదీంతో రతాను బీడు పడ్డ ఇద్దరి భూములలో వ్యవసాయం చేసుకొని వృద్ధులమైన తాము బ్రతకడా నికి భూమి ట్రాక్టర్‌తో దున్నించడానికి చూడగా వారం రోజుల నుండి మమ్ముల్ని భూములు లోకి రాకుండా పెద్ద కుమారుడు దేవరాజు బెదిరిం పులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అట్టి భూమిలో 30 వేల రూపాయలు ఖర్చు చేసి నారు పోస్తే వ్యవసాయం చేసుకోనివ్వడం లేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిలో వ్యవసాయం చేసుకుని బతికేటట్లు మా కుమారులు ఇద్దరినీ పిలిపించి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీని కలిసి మొరపెట్టుకున్నారు. వృద్ధులకు న్యాయం చేయాలని కలెక్టర్ సిరిసిల్ల ఆర్డీవోను ఆదేశించగా జిల్లా ఎస్పీ స్థానిక పోలీసులను ఆదేశించారు,

# మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా వినయ్ నాయక్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** మంథని ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా ఎం. వినయ్ నాయక్ బుధవారం బాధ్యతల స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రేంజ్ ఆఫీసర్ రమేష్ రాథోడ్ లాంగ్ లీవ్ లో వెళ్లడంతో ఇక్కడే పనిచేస్తున్న డిఆర్ఓ రమేష్ గత కొన్ని రోజులుగా ఇన్చార్జి ఎఫ్ ఆర్ ఓ గా పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి స్ట్రైకింగ్ ఫోర్స్ లో పనిచేస్తున్న వినయ్ నాయక్ ను మంథని ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బదిలిచేయడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వినయ్ నాయక్ ను సెక్షన్ ఆఫీసర్లు నరసయ్య, అఫ్జల్ అలీ, సోని కిరణ్, బీట్ ఆఫీసర్లు రాంసింగ్, ప్రదీప్, శ్రీకాంత్, పవన్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాకా విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని పెద్దపల్లి సుభాష్ నగర్ వద్ద ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం ఆద్వర్యంలో బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. 7సార్లు ఎంపీగా,3 సార్లు ఎమ్మెల్యేగా,3 సార్లు కేంద్ర మంత్రిగా కాకా వెంకటస్వామి బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని సంఘాల నాయకులు కొనియాడారు. కాకా విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరు కైలాసం, గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని సతీష్ గౌడ్, బోడగుంట సంతోష్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పైడ తిరుపతి, ఓదెల మండలం మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్, మాల సంఘం జిల్లా అధ్యక్షులు పాతకుల మహేష్, రెడ్డి సంఘం నాయకులు పత్తి లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

# కోరుట్ల మున్సిపల్‌లో అమ్మకు అక్షరమాల కార్యక్రమం




**చురకలు ప్రతినిధి, కోరుట్లజనవరి 07 :** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘం సభ్యులకు చదవడం వ్రాయడం నేర్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ULLAS పథకంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమం నిర్వహించబడింది జగిత్యాల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయగా కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు చదవడం వ్రాయడం నేర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని అక్షరాస్యత ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు వాలంటీర్ల సహకారంతో ప్రతి మహిళ అక్షరజ్ఞానం సంపాదించి తమకు రావలసిన ప్రభుత్వ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయంగా దరఖాస్తులు వ్రాసి సమర్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో CRP\T మాధవిలత స్రవంతి అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు వాలంటీర్లు మహిళలకు సులువైన పద్ధతిలో చదవడం వ్రాయడం బోధించేందుకు మార్గదర్శిని పుస్తకాన్ని అనుసరించాలని సూచించారు మహిళలు అక్షరజ్ఞానం పొందేందుకు అక్షర వికాసం పుస్తకం ఎంతో ఉపయోగకరమని తెలిపారుఈ కార్యక్రమంలో మెప్మా DMC సునీత TMC శ్రీరామ్ గౌడ్ జూలు గంగారాణి సంధ్య మహిళా సమాఖ్య ప్రతినిధులు మెప్మా రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో ఎస్సీ స్టడీ సర్కిల్ సూపర్ సక్సెస్

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 7 :** మాజీ సీఎం కేసిఆర్ పాలనలో ఏర్పాటు చేసిన ఎస్సీ స్టడీ సర్కిల్ సూపర్ సక్సెస్ అయ్యాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం ఎస్సీ స్టడీ సర్కిళ్లం వెలుగు వెలిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో క్రమంగా తమ ప్రతిభను కోల్పోతున్నాయన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ స్టడీ సర్కిళ్లలో బోధన నిలిచి పోవడంతో ప్రవేశాలు జరగడం లేదన్నారు. జగిత్యాలలోని స్టడీ సర్కిల్లో 2024 ఆగస్టు నుండి ప్రవేశాలు లేకపోవడంతో మూతపడిందని, భవనాలకు అద్దె చెల్లించకపోవడం, ఇతర వసతులు లేకపోవడంతో తాళాలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి 15 నెలల అద్దె చెల్లించలేదని, భవనాల యజమానులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో డిసెంబర్ లో 3 నెలల అద్దెను చెల్లించినట్లు తెలిపారు. హైద్రాబాద్ మినహా అన్ని స్టడీ సర్కిళ్లలో 17 నెలలుగా శిక్షణ నిలిచిపోయిందని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి మూత పడిన స్టడీ సర్కిళ్లను పున'ప్రారంభించాలని, స్టడీ సర్కిళ్ల నిర్వహణకు అవసరమైన వసతులు కల్పించాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మోర్తాడ్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ

**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**
**-భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**





**చురకలు ప్రతినిధి, మెర్తాడ్ , జనవరి 7 :** నిజామాబాద్ జిల్లా మెర్తాడ్ గ్రామంలోని అయ్యప్ప స్వామి అలయం లో బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ ఆడంబరం గా జరిగింది.పటణం కు చెందిన పాలేం విక్రమ్ - హరిష స్వామి నిర్వహించిన పుజలో అర్చకులు నరంభట్ల భరద్వాజ శర్మ కరకమములచే గణపతి, సుబ్రహ్మణ్యం కలిశ,గంట,అయ్యప్పస్వామి అభిషేకాలు,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు .భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి.పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎలిగేటీ రమేష్,అంకతి భరత్ కుమార్, చింత లవకుమార్, అనంతుల రమేష్, జిల్లా సాయి గణేష్, వెలగందుల అఖిల్,మెత్కురి రాంషాగౌడ్, మాజీ జడ్పీటీసీ కంఠం భారతి ,మాజీ సర్పంచ్ కంఠం రమేష్,కంఠం శివచరణ్,అరె రమేష్,కట్ట భుమేశ్వర్, తాటికొండ రణధిర్,గంగం రాకేశ్,కట్టపవన్ మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన బిజెపి నేత రఘు

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 7 :** బీజేపీ రాష్ట్ర నాయకులు, నిత్య సాయి చారిటబుల్‌ట్రస్ట్ వ్యవ స్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు బుధ వారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మెట్ పల్లి బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తండ్రి బొడ్ల చిన్న గంగారాం ఇటీవల మృతి చెందగా బీజేపీ రాష్ట్ర నాయకులు , నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.మెట్‌పల్లి పట్టణంలోని వారి నివాసంలో ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరై బొడ్ల చిన్న గంగారాం చిత్రపటానికి నివాళు లర్పించారు.అనంతరం మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురిగి శ్రీనివాస్ ఇటీవల మాతృవియోగం చెందగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పరామర్శించి సంతాపం తెలిపారు.



# బస్టాండ్ కుడలి వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 07 :** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో బుధవారం గ్రామస్తులు బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని విలేకరుల సమావేశంలో మాట్లాడారు .గ్రామానికి చెందిన సర్పంచ్ చంద్ర మౌళి ఎలాంటి తీర్మానాలు లేకుండా, అదే విధంగా బస్టాండ్ సెంటర్ లో 2007 సంవత్సరంలో అదేవిధంగా ఇప్పటివరకు జరిగిన మూడు దఫాలుగా ఉన్న సర్పంచ్లు చేసిన తీర్మానం లో మామిడాలపల్లి గ్రామ బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిం దని తెలిపారు.సర్పంచ్ చంద్రమౌళి ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఎటువంటి తీర్మానం చేయకుండా నే బస్టాండ్ సెంటర్లో గుంత తవ్వి చత్రపతి శివాజీ విగ్రహం పెడతామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహం పెట్టేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దరిపెల్లి పోచయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దరిపల్లి సురేష్,వార్డ్ సభ్యులు గుండెటి మౌనిక సుధాకర్, గుండేడి నరసయ్య దరిపెల్లి మధు,మంతెన లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి తిరుమలేష్,మహేష్ రవీందర్ శ్రీనివాస్ సుధాకర్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అవగాహన సదస్సు



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం, జనవరి 7 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐఐ అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.డయల్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలపై ఎన్ఆర్ఐ మమకారం



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 7 :** ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని తరగతి గదుల్లో డెస్క్ ల మరమ్మత్తు కోసం అమెరికాలో ఉంటున్న విశాఖపట్నానికి చెందిన ఎం.మహేంద్ర రూ.11 వేలు సాయం అందించారు. కళాశాలలో డెస్కు పూర్తిగా చెడిపోయి విరిగిపోవడంతో కళాశాల విద్యార్థులు చదువుకునే విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామయ్య ద్వారా విద్యార్థుల సమస్యను ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసుకొని తన ఫేస్ బుక్ మిత్రుడైన మహేంద్రకు ఫోన్ ద్వారా వివరించడంతో రూ.11 వేలు పంపించారు. వాటితో అన్ని డెస్కును మరమ్మత్తు చేయించారు.కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శైలజ,వైస్ ప్రిన్సిపల్ చల్ల రామయ్య,అధ్యాపకులు,మామిడి శ్రీనివాస్,చల్ల గంగన్న, జగన్నాథంలు సాయం అందించిన మహేంద్రతో పాటు రమేష్‌ను అభినందించారు.

## మాజీ సీఎం పృద్వీరాజ్ చౌహాన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 7 :** భారత ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఖండించారు.బుధవారం ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ప్రధాని మోడీని ఎత్తుకెళ్తారని మాజీ సీఎం పృద్వీరాజ్ చౌహాన్ వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు.భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశాల్లో ఒకటని,మోడీ ప్రపంచ దేశాల్లో శక్తివంతమైన నాయకుడని పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను సైతం ఎదుర్కొనే సత్తా ప్రధాని మోడీకి ఉందన్నారు.ఈ సమావేశంలో నాయకులు పుప్పాల సత్య నారాయణ,అక్కినపల్లి కాశీవాదం,సింగం గంగాధర్,వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్,మాజీ కౌన్సిలర్ ఆరవ లక్ష్మి,నేముల దేవరాజం,బాసెట్టి దుబ్బరాజం, నరేందుల శ్రీనివాస్,అనుమల్ల భుజంగం,గాదాసు భూమన్న,చిలుక రాజన్న, వేములు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి

**-సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 07 :** తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2026 గైడ్స్‌ను కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్‌మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల, బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పదవ తరగతివార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 25 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం పార్టీ తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం, ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో.. హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 20పాఠశాలలను స్థాపించి, 20 వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత చెడు వ్యసనాలను మాని ఉన్నత మైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. సాలారే మిల్లత్ గైడ్స్ ను దివంగత సుల్తాన్ సలావుద్దీన్ నాడు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈవిద్యా ప్రణాళికను తయారు చేశారని ఆయన గొప్ప సంకల్పంతో నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా , ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమం లో పెద్దపల్లి పట్టణ ఎంఐఎం అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఇమ్రాన్,కమిటీ సభ్యులు శోభిబేగ్, కలీం ,ఉమేర్‌తోపాటు ప్రధానోపాధ్యాయులు యేసు రత్నం,ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**-ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి ఐటీఐ కాలేజీలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తు లో ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనా ల్లో సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియో గించాలని సూచించారు. వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం,రోడ్డును దాటేట ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను తాము పాటించ డంతో పాటు,తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులు కూడా వాటిని పాటించేలా ప్రోత్సహించాలని విద్యార్థు లను కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఓ రంగారావు,ఏఎంవీఐ మధు, ఎస్ఐ సహదేవ్ సింగ్,సిబ్బంది పాల్గొన్నారు.

# కలిసికట్టుగా గ్రామాభివృద్ధి చేసుకుందాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** కలిసికట్టుగా గ్రామాభివృద్ధి చేసుకుందాం అని కమాన్ పూర్ మండలం పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుధ్య, త్రాగునీటి, వీధి దీపాల సమస్య పై దృష్టి కేంద్రీకరించాలని ఆమె అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిద్దామని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పారిశుద్ధ కార్మికుల ను భర్తీ చేయాల్సి ఉందని పెంచికల పోయేట గ్రామస్తులైన, లేక వేరే గ్రామాల వారైనా దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి సూది రెడ్డి ప్రవలిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గాయపడ్డ యువకునికి 50,000 అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 7 :** కమాన్‌పూర్ గ్రామ పంచా యతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన కొంత చందు వైద్య పరీక్షల నిమిత్తం 50 వేల రూపాయలను నీట్ 2026 పేరెంట్స్ గ్రూపు వారు కొంతం వనితకు అందజేశారు. ఇటీవల కొంత చందు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అతని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేయించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కొంతం చందు చికిత్సకు అంత స్తోమత లేకపోవడంతో బాధిత కుటుంబం సహాయం అందించాలని పలువురిని వేడుకుంటున్నారు. దీనిలో భాగంగా నీ కుటుంబ సభ్యులకు తెలుసుకొని వారు 50వేల రూపాయల ను చందు తల్లికి అందించారు.

## హుజూరాబాద్ కేంద్రంగా "పివి జిల్లా" పై

# మళ్ళీ చిగురిస్తున్న ఆశలు

**-జిల్లాల పునర్విభజనపై అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి పొంగులేటి**



**(కోరం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజూరాబాద్)**

గత ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల విషయంలో పునపరిశీలన చేసి శాస్త్రీయంగా జిల్లాలను క్రమబద్ధీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో చేసిన ప్రకటన హుజూరాబాద్ ప్రాంతంలో చర్చనీయాంశం కావడమే కాకుండా హుజూరాబాద్ కేంద్రంగా పి.వి.జిల్లా ఏర్పాటు మరోసారి తెరపైకి వచ్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగిన విషయం తెలిసిందే. అయితే నాటి నుండే హుజూరాబాద్ కేంద్రంగా భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న పి.వి.నరసింహారావు పేరుతో కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పి.వి. జిల్లా సాధన కమిటీ కూడా ఆవిర్భవించింది. కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. కానీ అప్పటి ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోలేదు. ఐతే ఇప్పటికి జిల్లాల పునర్వ్యవస్థీకరణలో హుజూరాబాద్ జిల్లాకు అన్యాయం జరగదాన్ని ఈ ప్రాంత ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనను వ్యక్తం చేస్తూనేవున్నారు. 2023 తెలంగాణ శాసన సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబును పి.వి.జిల్లా సాధన కమిటీ సభ్యులు కలిసి హుజూరాబాద్ కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని, వరంగల్ కేంద్రంగా గత ప్రభుత్వ హన్మకొండ,వరంగల్ పేరుతో ఒకే కేంద్రంలో రెండు జిల్లాలను అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిందని, హన్మకొండ జిల్లాలో హుజూరాబాద్ పాత తాలుకాకు చెందిన మూడు మండలాలను విలీనం చేయడం అన్యాయమని సుదీర్ఘమైన నివేదికను అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన కాంగ్రెస్ కమిటీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు విడుదల చేసిన తమ మేనిఫెస్టోలో పి.వి.పేరుతో జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. అదే ఏడాది అప్పటి పి.సి.సి.అధ్యక్షుని హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంతరెడ్డి జమ్మికుంట లో జరిగిన తమ పార్టీ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ తమ పార్టీ అధికారంలోకి వస్తే పి.వి.పేరుతో జిల్లాను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో పి.వి.జిల్లా కమిటీ ఆ పార్టీ కి చెందిన ప్రముఖులను కలిసి జిల్లా ఏర్పాటు విషయమై పలుమార్లు విజ్ఞాపన పత్రాలు అందచేస్తూనే ఉంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ప్రకటనతో హుజూరాబాద్ ప్రాంత ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. ఇప్పటికైనా హుజూరాబాద్ కేంద్రంగా పి.వి. పేరుతో జిల్లాను ఏర్పాటు చేస్తారని గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. దేశ ప్రధానిగా పనిచేసిన పి.వి.నరసింహారావు తన రాజకీయ జీవితాన్ని హుజూరాబాద్ నుండే ప్రారంభించారు. ఆయన స్వగ్రామమైన వంగర హుజూరాబాద్ కు సమీపంలో ఉంది.

**ఎన్నిమండలాలు వస్తాయి?**

హుజూరాబాద్ కేంద్రంగా పివి జిల్లా ఏర్పాటైతే.. హుజూరాబాద్, సైదాపూర్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట,కమలాపూర్, శంకరపట్నం,ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, టేకుమట్ల,మొగుళ్లపల్లి మండలాలు ఇందులోకి వచ్చే అవకాశం ఉంది. అలాగే జిల్లా ఏర్పాటుతో పాలన అందుబాటులోకి రానుంది. గత ప్రభుత్వ హయాంలో కొన్ని జిల్లాలను నాటి అధికార పార్టీ నేతలు అవసరం లేకున్నా ఏర్పాటు చేసారని,కానీ ఇక్కడ ప్రజల డిమాండ్ ఉందని, ఫీజిబిలిటీ ఉందన్న విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. పివి జిల్లా ఏర్పాటైతే కరీంనగర్ – వరంగల్ నగరాల మధ్య ఉన్న హుజూరాబాద్ మరింత అభివృద్ధిలో ముందుకు వెళ్ళే అవకాశం ఉందని ఇక్కడి వ్యాపారులు, విద్యావేత్తలు చెప్తున్నారు.

**నాడు మేనిఫెస్టోలో చెప్పారు.. : జె ఏ సి నేతలు**

కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు హుజూరాబాద్ కేంద్రంగా పి.వి.పేరుతో జిల్లాను ఏర్పాటు చేయాలని పి.వి.జిల్లా సాధన జె.ఏ.సి .కమిటీ నేతలు ఆవునూరి సమ్మయ్య, వంగల హనుమంతు గౌడ్, పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ముక్కెర రాజు, తునికి సమ్మయ్య, తూముల వెంకట్ రెడ్డి,రవిశంకర్ శుక్లా, ఐలయ్య, విష్ణుదాసు గోపాల రావు, పోలాడి రామారావు, రుద్రారపు రాంచంద్రం, అయిత హరీష్ పలువురు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేసారు.

**నేడు ర్యాలీ**

హుజూరాబాద్ కేంద్రంగా పివి నరసింహారావు పేరుతో పివి జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. పివి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించనున్నారు. ప్రభుత్వ హై స్కూల్ మైదానం నుండి బస్టాండు అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ జరగనుంది. ఈ ర్యాలీలో అన్ని వ్యాపార వర్గాలు విద్యావంతులు హాజరై విజయవంతం చేయాలని కమిటీ నేతలు కోరారు.